క్లుప్తంగా

కవులు ప్రజాపక్షాన నిలవాలి



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రచయితలు

సిద్దిపేటకమాన్: ప్రభుత్వాలు మారినా, పరిస్థితులు మారినా కవులు ఎప్పుడూ ప్రజల పక్షాన నిలబడాలని తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు మాల్లారెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో వెన్నెల సాహితీ సంగమం ఆధ్వర్యంలో నారాయణ రాసిన 'మళ్లీ మనిషిలోకి' స్వాతి దేవర రాసిన 'స్వాతి చినుకులు' కవితా సంపుటులను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవులు వర్తమాన పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కవిత్వం రాయాలన్నారు. కార్యక్రమంలో యాదగిరి, స్రవంతి, మహిపాల్, సుధాకర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాల వద్ద వైద్య సిబ్బంది



పల్వన్‌కుమార్

సిద్దిపేటకమాన్: సిద్దిపేటలో 15, 16వ తేదీల్లో నిర్వహించనున్న గ్రూప్ 2 పరీక్షా కేంద్రాల వద్ద అత్యవసర మందులతో వైద్యారోగ్యశాఖ సిబ్బంది అందుబాటులో ఉంటారని డీఎంహెచ్‌ఓ డాక్టర్ పల్వన్‌కుమార్ తెలిపారు. పరీక్షలు జరగనున్న 37 కేంద్రాల్లో సిబ్బంది అందుబాటులో ఉంటారని చెప్పారు.

'సహారా' బాధితుల పాదయాత్ర



హుస్నాబాద్‌కు చేరిన పాదయాత్ర

హుస్నాబాద్: సహారా ఇండియా వల్ల మోసపోయిన ఖాతాదారులకు వెంటనే డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ బాధితులు శనివారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. డిసెంబరు 13న కోహెడ నుంచి చేపట్టిన పాదయాత్ర 14న హుస్నాబాద్, 15న ముల్కనూర్‌కు చేరుకుంటుందని తెలిపారు. ఆ సంస్థను 2022లో నిషేధించినా ఇంకా అక్రమంగా వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. సంస్థ ఆస్తులను వేలం వేసి దోచుకున్న డబ్బును బాధితులకు సత్వరమే చెల్లించాలని డిమాండ్ చేశారు.

జీవితాన్ని మార్చేది చదువే..



విద్యార్థులతో రాంచందర్‌రావు

చిన్నకోడూరు(సిద్దిపేట): మనిషి జీవితాన్ని మార్చేది చదువు ఒక్కటేనని ప్రముఖ వైద్యుడు రాంచందర్‌రావు అన్నారు. ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు తన సొంత డబ్బులతో శనివారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చలితో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా దుప్పట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. వార్డెన్ రవి, విద్యార్థులు ఉన్నారు.

మందుబాబులకు జరిమానా

సిద్దిపేటకమాన్: మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వాహనదారులకు కోర్టు జరిమానా విధించింది. ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని పలు ప్రాంతాలలో తమ సిబ్బందితో కలిసి వారం రోజుల క్రితం నిర్వహించిన తనిఖీల్లో 21మంది పట్టుబడ్డారు. వారిని కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి రూ.17,500 జరిమానా విధించినట్లు సీఐ తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత



చెక్కులు అందజేస్తున్న నాయకులు

మిరుదొడ్డి(దుబ్బాక): దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి సహకారంతో మిరుదొడ్డి మండల కేంద్రానికి చెందిన గజిబింకార్ దస్తగిరి, పసుల కాడి అనిత, గుడ్డోల్ల చంద్రయ్య, దోమల లక్ష్మి, పుల్లూరి పోచవ్వలకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను బీఆర్‌ఎస్ నాయకులు శనివారం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్‌రెడ్డి, సూకూరి లింగం, తుమ్మల బాల్‌రాజు, వల్లాల సత్యనారాయణ. గొట్టం భైరయ్య, దుర్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



దౌల్తాబాద్(దుబ్బాక): మాట్లాడుతున్న చెరుకు శ్రీనివాస్‌రెడ్డి



ములుగులో మెనూ ప్రారంభిస్తున్న అదనపు డీసీపీ చంద్రబోస్



చేర్యాల(సిద్దిపేట): భోజనం చేస్తున్న ఎంపీడీఓ మహబూబ్ అలీ

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

- గురుకులాల్లో అధికారులు, నాయకుల పరిశీలన
- నూతన డైట్ మెనూ ప్రారంభోత్సవం
- చిన్నారులతో కలిసి సహపంక్తి భోజనాలు

విద్యార్థుల సంపూర్ణ ఆరోగ్యం కోసం పౌష్టికాహారం అందించడానికి ప్రభుత్వం గురుకులాల విద్యార్థులకు కాస్మొటిక్, డైట్ చార్జీలు 40శాతం పెంచింది. అందరికీ ఒకే రకమైన ఆహారం అందజేసేందుకు కామన్ ఫుడ్ కార్యక్రమం చేపట్టింది. అందులో భాగంగా శనివారం జిల్లా వ్యాప్యంగా ఉన్న గురుకులాలు, హాస్టళ్లను అధికారులు, పలువురు నేతలు సందర్శించారు. ప్రభుత్వం ప్రకటించిన న్యూ కామన్ డైట్ మెనూను ప్రారంభించారు. మెనూ వివరాల పుస్తకాలు ఆవిష్కరించారు. గురుకులాల్లో స్థితిగతులు పరిశీలించి తగు సూచనలు చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బందితో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. తల్లిదండ్రుల అభిప్రాయాలు తెలుసుకున్నారు.



హుస్నాబాద్‌రూరల్: విద్యార్థులతో కలిసి ఆర్డీఓ మూర్తి, గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి..



వర్గల్(గజ్వేల్): డైట్ మెనూ ప్రారంభిస్తున్న జేడీ శ్రీనివాస్‌రావు, ట్రైయినీ ఐపీఎస్ రుత్విక్ సాయి



ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్‌ను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ శ్రీలత తదితరులు



ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): మెనూ ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకుడు అత్తు ఇమామ్, వార్డెన్‌లు



గజ్వేల్‌రూరల్: బాలుర హబ్‌లోని సంక్షేమ హాస్టల్‌లో చిన్నారులతో కలిసి ఏఎంసీ చైర్మన్ నరేందర్‌రెడ్డి ..



నంగునూరు(సిద్దిపేట): విద్యార్థులతో మాట్లాడుతున్న డీపీఓ దేవకీదేవి



తొగుట(దుబ్బాక): మాట్లాడుతున్న డీసీపీ నర్సింహ

కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే



లెనిన్‌నగర్‌లో సర్వే చేస్తున్న అధికారులు

కొమురవెల్లి(సిద్దిపేట): మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే కొనసాగుతుంది. మండలంలోని అయినాపూర్‌లో కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ రమణారెడ్డి అలాగే లెనిన్‌నగర్‌లో కాంగ్రెస్ మండల ప్రధానకార్యదర్శి సనాది భాస్కర్ ఆధ్వర్యంలో అధికారులు ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం అవినీతికి తావు లేకుండా అర్హులందరికీ ఇళ్లు కేటాయిస్తోందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ తప్పకుండా అమలు చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో సనాది నాగ రాజు, దాసరి శ్రీనివాస్, దాసరి యాదగిరి, దండు నర్సింహులు, నీల మధు పాల్గొన్నారు.

డ్రగ్స్ నిర్మూలన అందరి బాధ్యత



మాట్లాడుతున్న ఆర్గనైజర్ కమలాకర్ రెడ్డి

మిరుదొడ్డి(దుబ్బాక): డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని రన్ ఫర్ యాంటీ డ్రగ్స్ యూత్ ఫోర్స్ ఆర్గనైజర్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం 2కే రన్ నిర్వహించారు. డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెల్లోకి చొచ్చుకొచ్చిన డ్రగ్స్ మహమ్మారి వల్ల యువత భవిష్యత్ అంధకారంలో మగ్గిపోయే ప్రమాదం ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు సూకూరి లింగం, అంజిరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ సత్యనారాయణ, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు బాల్‌రాజు, మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండీ అహ్మద్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ భైరయ్య, ధర్మారం కుమార్, ఐలయ్య పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి

కొమురవెల్లి(సిద్దిపేట): పేకాట స్థావరంపై పోలీసులు దాడిచేసి ఏడుగురిని అరెస్టు చేశారు. శనివారం ఎస్‌ఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం శనివారం వేకువజామున కొమురవెల్లి నుంచి చేర్యాలకు వెళ్లే దారిలో గల ఓరేకుల షెడ్డులో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు పేకాట స్థావరంపై పోలీసులు దాడిచేశారు. ఏడుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ13,090 స్వాధీనం చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

స్వామి కల్యాణానికి పటిష్ట బందోబస్తు

ఏసీపీ సతీశ్



కొమురవెల్లిలో ఆలయ పరిసరాలను పరిశీలిస్తున్న ఏసీపీ సతీశ్

కొమురవెల్లి(సిద్దిపేట): ఈ నెల 29న జరగనున్న మల్లికార్జున స్వామి కల్యాణానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామని హుస్నాబాద్ ఏసీపీ సతీశ్ చెప్పారు. కల్యాణం నిర్వహించే తోటబావి ప్రాంగణంతో పాటు పార్కింగ్ ప్రదేశాలను శనివారం ఆయన పరిశీలించారు. స్వామి కల్యాణానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని స్థానిక పోలీసులను ఆదేశించారు. అవసరమై ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ఆలయ అధికారుల సమన్వయంతో పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో చేర్యాల సీఐ శ్రీను, ఎస్‌ఐ రాజు తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దు

మద్దూరు(హుస్నాబాద్): పోలీసు సిబ్బంది తమ విధులపై నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని ఏసీపీ సూచించారు. మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ ఆయన సందర్శించి రికార్డులు, పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్న వరుస దొంగతనాలను అరికట్టేందుకు పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారన్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. స్టేషన్‌లో పూర్తి స్థాయిలో సిబ్బందిని నియమిస్తామని స్పష్టం చేశారు. ఆయన వెంట చేర్యాల సీఐ శ్రీను, ఎస్‌ఐ షేక్ మహబూబ్ ఉన్నారు.

బాల్య వివాహాలను అరికడదాం



ప్రతిజ్ఞ చేస్తున్న మహిళలు

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని పెద్ద కోడూరులో శనివారం మహిళా సంఘాలతో సమావేశం నిర్వహించారు. బాల్య వివాహాలను అరికడదామని మహిళలు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వెలుగు అధికారి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా నియంత్రించాలన్నారు. బాల్య వివాహాలు జరిగితే పంచాయతీ, ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. పిల్లలందరికీ విద్య, భద్రత కోసం కృషి చేయాలని, గ్రామంలో పచ్చదనం, పరిసరాల పరిశుభ్రతకు పాటుపడాలని సూచించారు. అక్షరాస్యత పెంచేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఐక్య ఉద్యమాలకు సిద్ధంకండి

సీఐటీయూ రాష్ట్ర నేత గోపాలస్వామి

సిద్దిపేటజోన్: విద్యుత్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి గోపాలస్వామి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక టీటీసీ భవన్ వద్ద యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నాలుగో జిల్లా మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2022లో తెచ్చిన విద్యుత్ సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. ప్రైవేటీకరణ జరిగిన రాష్ట్రాల్లో ఉద్యోగ భద్రత లేదని, వేతనాలు సక్రమంగా అందడంలేదని చెప్పారు. కార్యక్రమంలో అశోక్, చంద్రారెడ్డి, సుధాకర్, మధు, రవి, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

జీఓ 21ని పునః సమీక్షించాలి

గజ్వేల్‌రూరల్: కనీస వేతనాల సలహా మండలిని నియమిస్తూ విడుదల చేసిన జీఓ 21ని పునః సమీక్షించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బండ్ల స్వామి డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ 12మందితో కమిటీ వేయగా అందులో ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ సంఘాలకు మాత్రమే ప్రాతినిధ్యం కల్పించారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వైఖరిని మార్చుకోవాలని డిమాండ్ చేశారు.

రైతుల సంక్షేమం కోసం కృషి

బెజ్జంకి(సిద్దిపేట): రైతుల సంక్షేమం కోసం మార్కెట్ కమిటీ పాలకవర్గం కృషి చేస్తోందని చైర్మన్ పులి కృష్ణ చెప్పారు. మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ కారాలయంలో శనివారం పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్‌లో చేపట్టే పనులు, అజెండా అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో మార్కెట్ శాఖ కార్యదర్శి వెంకటయ్య, వైస్ చైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

వేడుకగా వార్షికోత్సవం

నంగునూరు(సిద్దిపేట): స్థానిక కల్యాణ వేంకటేశ్వరాలయం 20వ వార్షికోత్సవం నిర్వహించనున్నట్టు మంగు ధార్మిక సంస్థ వ్యవస్థాపకుడు, ఆలయ నిర్మాత రాధకిషన్‌రావు శనివారం తెలిపారు. ఆదివారం ఉదయం 6గంటలకు స్వామివారి విశేష అర్చన, అలంకరణ, వేద పఠనం, సుదర్శన హోమం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు కనుల పండువగా కల్యాణం నిర్వహిస్తామని చెప్పారు.

ఉత్సాహంగా విజ్ఞానయాత్ర



వరంగల్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయులు

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని కమ్మర్లపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు శనివారం విజ్ఞాన విహారయాత్రకు వెళ్లారు. వరంగల్‌లోని వెయ్యి స్తంభాల గుడి, రామప్ప దేవాలయం, భద్రకాళి దేవాలయం, వరంగల్ కోట, కాకతీయ తోరణం సందర్శించారు. ఇలాంటి విజ్ఞాన విహారయాత్రల వల్ల విద్యార్థులకు ప్రకృతి, సంస్కృతి, ఆధ్యాత్మికతపై అవగాహన కలుగుతుందని హెచ్‌ఎం నర్సింహాచారి తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి సైక్లింగ్ విజేతకు అభినందనలు



వరుణ్ రెడ్డిని అభినందిస్తున్న ప్రతినిధులు

సిద్దిపేటజోన్: జాతీయ స్థాయి ట్రాక్ సైక్లింగ్‌లో పాల్గొని టీమ్ ఈవెంట్స్‌లో పతకం సాధించిన జిల్లా క్రీడాకారుడు అయిలేని వరుణ్ రెడ్డికి ఘన సన్మానం జరిగింది. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి, సిద్దిపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు బండారు శ్రీనివాసులు, కార్యదర్శి వెంకట నర్సయ్య శనివారం అభినందించారు. భవిష్యత్‌లో మరింత రాణించాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రతినిధులు భూలోకం, విజయకాంత్ రావు, వివిధ జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

సత్వర న్యాయం కోసం లోక్ అదాలత్



హుస్నాబాద్: కేసులను పరిష్కరిస్తున్న న్యాయమూర్తి కృష్ణతేజ్

హుస్నాబాద్: వివిధ రకాల కేసుల్లో సత్వర న్యాయం పొందేందుకు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని న్యాయమూర్తి కృష్ణతేజ్ సూచించారు. స్థానిక అదనపు జూనియర్ సివిల్ కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా 585 కేసులను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కక్షిదారులు రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకోవాలన్నారు.

649 కేసులు పరిష్కారం

దుబ్బాక: జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా దుబ్బాక కోర్టు పరధిలోని 649 కేసులు పరిష్కారం అయినట్లు జడ్జి వేముగంటి తరణి తెలిపారు.

ప్రభుత్వంపై ఆరోపణలు సరికాదు

కాంగ్రెస్ పార్టీ నేతలు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): రాష్ట్ర ప్రభుత్వంపై నందిని సిధారెడ్డి చేసిన చౌకబారు ఆరోపణలు సరికాదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ పోతిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పూజల గోపికృష్ణ అన్నారు. పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వంపై అర్థరహిత ఆరోపణలు చేస్తూ అమరవీరులు, ఉద్యమకారులు, కవులు, కళాకారుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడటం తగదని మండిపడ్డారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ వైస్ చైర్మన్ కలీమొద్దీన్, కిసాన్ సెల్ జిల్లా జనరల్ సెక్రెటరీ జనార్దన్, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పీపుల్స్ కాన్ఫరెన్స్‌కు తరలిరండి

సిద్దిపేటకమాన్: విపంచి కళానిలయంలో గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జరగనున్న పీపుల్స్ కాన్ఫరెన్స్‌ను విజయవంతం చేయాలని ఫౌండేషన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి సూర్యకిరణ్ తెలిపారు. ప్రెస్‌క్లబ్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గద్దర్ రాసిన జీవకణం, తరగని గని, లష్కర్, అండర్ గ్రౌండ్ పుస్తకాలను ఆవిష్కరిస్తామన్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు, ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తదితరులు హాజరు కానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శంకర్, శ్రీహరియాదవ్, శ్రీకాంత్, శేఖర్, నర్సింహులు పాల్గొన్నారు.

పేషెంట్లకు దుప్పట్ల పంపిణీ



సిద్దిపేటఅర్బన్: మండలంలోని మిట్టపల్లిలోని సురభి మల్టీస్పెషాలిటీ ఆస్పత్రిలో శనివారం పోలీస్ కానిస్టేబుల్ మహేందర్ వర్మ పేషెంట్లు, వారి సహాయకులకు దుప్పట్లు, పళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలి తీవ్రత పెరగడంతో చికిత్స పొందేవారు చలితో ఇబ్బందులు ఎదుర్కొంటారన్న ఉద్దేశ్యంతో దుప్పట్లు అందజేశామన్నారు. కార్యక్రమంలో సురభి ఆస్పత్రి సిబ్బంది, పీఆర్‌ఓ పరశురాములు, స్టాఫ్ నర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దత్తజయంతి మహోత్సవం

వర్గల్(గజ్వేల్): నాచగిరి దత్తాత్రేయ మందిరంలో శనివారం దత్త జయంతి మహోత్సవం ఘనంగా జరిగింది. అర్చకులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఈఓ అన్నపూర్ణ, భక్తులు పూజల్లో పాల్గొన్నారు.



హోమం నిర్వహిస్తున్న అర్చకులు



విశేషాలంకరణలో దత్తాత్రేయస్వామి

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
యం. నాగరాజు-9010957373
రమేష్ - 9951952990